# నాగాస్త్రం

ఎ. శ్యామలా రాణి

శత్తులూరు ఒకప్పుడు అడవి ప్రదేశం.

ఇప్పుడు మాత్రం అదంతా ఒక యూనివర్సిటీ.

అక్కడుంటే వాళ్ళంతా విద్యావంతులే! (విద్య—అవిద్య అన్న పదాలకు మౌలికార్థాన్ని వెతుక్కుని తర్కించ కూడదుమరి!)

విద్యావంతుల తర్వాత చెప్పుకోతగ్గవి ఆవులు, పాములు. ఆవటానికవి ఇరుగు పొరుగు పల్లెల ఆవులే, కాని వాటికెందుకో యూనివర్సిటీ అంటే వల్లమాలిన ప్రేమ.

చడీ చప్పుడూ లేకుండా బంగళాల గేట్లు ఎలా నాలుకతో తెరవాలో, అది కుదరని చోట ఎక్కడ ఫెన్సింగ్‌కి డ్యామేజ్ ఇవ్వాలో—అదీ కూడా కుదరని చోట వైర్ వర్క్ చేసినట్లుగా [illegible]పుకున్న యార్డ్‌లోకి ఎలా గెంతాలో వాటికి బాగా తెలుసు. అవి పొరుగు ఇళ్ళల్లోకి అలా గెంతటం చూస్తున్నప్పుడు "వాహ్, గోల్డ్ మెడలిస్టులే నిజంగా" అనుకుంటారు ప్రక్క వాళ్లు.

యూనివర్సిటీలో పెద్ద, చిన్న, చిల్లర ఉద్యోగాలెలా ఉంటాయో ఆ క్రమంలోనే వారి వారికి క్వార్టర్లు కూడా ఉంటాయి. ప్రతి క్వార్టర్‌కీ అంతో ఇంతో పెరళ్ళే ఉంటూంటాయి. గార్డెన్ పెంచలేకపోయినా, గడ్డి చెక్కించు కుందికి వాంగుగా ఒక మాలీ ఉంటాడు ప్రతీ ఇంటికీ.

ఆ గార్డెను, మాలీ రెండూ లేని ఇళ్లు జోరుగా రెండు గేట్లూ తెరచి పెట్టి గోవులకు స్వాగతం చెప్తూంటారు. (గడ్డిమేసి ఫ్రీ సర్వీస్ చేస్తాయిగా మరి!) పూల మొక్కలున్న వాళ్లు వాటిని గోమాతలనరు. "దిక్కుమాలిన ఆవు" అంటారు. అంటే అవి నిజంగా దిక్కులేనివని కాదు, పాలు పితికే వేళకి అవెక్కడా కనిపించవు పాపం!

యూనివర్సిటీ మానేజిమెంట్ వారికి చాలా కంప్లయింట్స్ వెళ్లేయి. వారికి యూనియన్ తీసుకునే "చేవ" లేదో "ఇచ్ఛ" లేదో తెలీదు కాని అరణ్య రోదనగా మిగిలిపోయాయి ఫిర్యాదులన్నీ.

అట్టి యూనివర్సిటీలో-

సీనియర్ ప్రొఫెసర్ కమ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ గారైన గోవర్ధనం గారికి లంకంత కొంప, పదిలంకలు పట్టేంత పెరడూ ఉంది. ఆ పెరట్లో సంవత్సరానికి నాలుగు వందలు పుచ్చుకుంటున్న మాలీ అనే విగ్రహము ఉంది. డబ్బుచ్చుకోడమే తప్ప వాడు పని [illegible]న్నగా చెయ్యడని ఆయనకు పీకలమొయ్యా కోపమూ ఉంది. ఆ కోపం తారస్థాయికి పోయి ఒకానొక రోజున వాడికి 'గెటౌట్' చెప్పేసారాయన.

మాలీలకు కూడా యూనియన్ [illegible]వటం చేత మరెవ్వడూ ఆ ఇంటి ఛాయలకు రాలేదు. గడ్డి విపరీతంగా పెరిగి పోతూంది. ఓ మూల పాముల భయం.

ఆయనది అమోఘమైన బుర్ర. మెరుపు లాంటి ఆలోచనొచ్చింది. వచ్చిందే తడవుగా ఓ గోమాతని కొనేసారు. అటు చిక్కని పాలు, ఇటు ఫ్రీ సర్వీస్!

గర్వంగా టై సవరించు కున్నారాయన. (ఆ టై, సూటూ ఆయన శరీరంలో అంగాల వంటివి, మరీ తప్పని సరి విషయాలకు తప్ప ఆ రెండూ క్షణం కూడా విడిచి పెట్టరు. ఒకనాడు ఇంగ్లీషు దొరలకు తమ తాత ముత్తాతలకు గల ఘనిష్ఠ సంబంధాన్ని వ్యక్తం చేసేందుకు అదొక్కటే మార్గం ఆయనకు)

ఇక— గోవర్ధనం గారుంటూన్న పెద్ద క్వార్టర్ల వెనుకనే బుల్లి క్వార్టర్లున్నాయి. ఆ లైనులో ఇంచు మించు వీళ్ళ [illegible] ఎదురింట్లోనే ఉన్నాడు నాగేశం.

నాగేశం గోవర్ధనం గారి డిపార్ట్‌మెంటే. అంతే కాదు పూర్వాశ్రమంలో వారి శిష్య రత్నం కూడానూ! డాక్టరేట్ ఉండి కూడా ఎన్నో సంవత్సరాల తరబడి లెక్చరరు గానే అఘోరిస్తున్నాడతను, కారణం—

చదువుకునే రోజుల్నుంచీ ప్రొ॥ గోవర్ధనం గారికీ నాగేశానికీ పడలేదు. నాగేశం దృష్టిలో ఆయన 'కర్కోటకుడు!' ఆయన దృష్టిలో నాగేశం 'ట్రబుల్‌సమ్ ఫెలో!' చదువై బయటికి పోయాడులే అనుకుంటే ఉద్యోగానికంటూ మళ్ళీ అక్కడికే తయారయ్యాడు నాగేశం. ఆయన కంట్లో నలుసు పడ్డట్టయింది.

తన మాజీ గురువు, డిపార్ట్‌మెంట్‌కి హెడ్డు అన్న గౌరవం లేకుండా ఆయన్ని దులిపి పారేస్తాడు నాగేశం. తన యథాశక్తి ఎప్పటికప్పుడు ప్రొమోషన్ ఆపు చేస్తూంటారాయన. ఇలా ఇద్దరి మధ్య ఒక విధమైన వైరం రాజుకుంది. అయినా ఎదురు పడ్డప్పుడిద్దరూ మామూలుగానే మాట్లాడు కుంటారు.

ఇలాంటి పరిస్థితిగా ఉండగా ఒకానొక రోజున—

గోవర్ధనం గారి గోవు నాగేశం ఇంట చొరబడి అతను ఎంతో ప్రేమగా పెంచు కుంటూన్న పూల చెట్లని తాంబూలం వేసుకోవడం ప్రారంభించింది. ఆవుల్ని పోల్చటం చేత కాని నాగేశం ఏదో పశువనుకుని పరుగెత్తుకెళ్ళి తరిమేశాడు.

కాని, అది తిన్నగా తన శత్రువు ఇంట్లోకే వెళ్ళడం చూసాక అతని పొరపాటు అర్థమైంది. తర్వాత చాలా సార్లు దాన్ని జాగ్రత్తగా నుదుటి మీద నల్లని మచ్చ, వంక కొమ్ము గుర్తుగా పెట్టుకున్నాడు.

"మళ్ళీ మరో సారి అది మా ఇంట్లో దూరేలా చెయ్యి దేవుడా!" అంటూ దండాలు పెట్టడం కూడ మొదలెట్టేడు.

ఏం గొడవ చేస్తాడో నాగేశం అని భయపడిన గోవర్ధనం గారు, అతను కిమ్మన కుండా ఊరుకోవడంతో 'నీ రోగం నా ఆవే కుదర్చాలిలే.' అనుకున్నారు సుస్మితంగా కోటు కాలరు సవరించుకుంటూ.


అయితే నాగేశం కొలిచే దేవుడికి జాలెక్కువో ఏమిటో మళ్ళీ అతనింట చొరబడింది ఆవు.

నాగేశం ఆనందానికి మేర లేదు. ప్రొమోషన్ వచ్చినంతగా పొంగి పోయాడు. మంచి ఒడుపుగా దాన్ని పట్టేసి, ఎన్నాళ్ళనుంచో రెడీగా దాచుకున్న గొలుసు దాని మెడకు తగిలించి పెరట్లో జామచెట్టుకి కట్టేసాడు.

ప్రొమోషన్ ఎటూ లేదు. ప్రొఫెసరు గారినైనా ఏడిపించాలని నిశ్చయించు కున్నాడు.

తన గోవు శత్రువు ఇంట బందీగా ఉన్న దృశ్యం చూసిన గోవర్ధనం గారికి కరచరణాలాడలేదు.

అది, తన గోవని తెలిసి కట్టేడా? తెలియక కట్టేడా? వెధవ తెలిసే కట్టేసుంటాడు. ఇలా తన మీద పగ సాధిద్దామనుకుంటున్నాడేమో! పోనీ తనే వెళ్ళి వదిలేయమంటేనో! అంత సులువుగా వదుల్తాడా? వాడి కసలే పోటి



తురుసుజా స్తీ-ముఖంమీదే ఏమన్నా అనగలడు. సీనియర్ ప్రొఫెసర్ కమ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ అప్పలాల్ ఒక ఆవు నిమిత్తం అన్ని మాటలు పడటమా ?" అనుకున్నాక, వెళ్ళ డానికి ఆయన మనసొప్పలేదు.

రాత్రి పన్నెండు గంటలయింది. ఆయనకు నిద్ర రావటంలేదు. ఊపిరాడనట్టు నానా బాధా పడుతున్నారు. ఆ బాధ చూడలేక ఆయన భార్యామణి శారదమ్మ ఓ ఉచిత సలహా ఇచ్చింది.

"వాడీ పాటికి నిద్దరోతుంటాడు. గప్ చుప్‌గా వెళ్ళి మీరే విప్పి వదిలేయండి దాన్ని" అని.

ఆయన కాసలహా నచ్చింది కాని "ఆ వెధవ గేటు కిర్రుమని వెధవ చప్పుడు చేస్తుందే ఎలా?" అన్నారు. ఆవిడ మళ్ళీ ఆలోచించి "ఆఁ!" అంది.

ఏమిటన్నట్టు చూశారాయన.

"మన ఆవెలా వెళ్ళింది వాడింట్లోకి ?"

"ఏ ముందీ ఫెన్సింగ్ వైర్లు దూకి !"

"మరి మీరు కూడా...."

ఆవిడ మాట పూర్తి కాకుండానే ఒళ్ళు మండిందాయనకి. "ఇంత బతుకు బతికి ఇంటవ తల చచ్చినట్టు-వైర్లు దూకే ఖర్మ నాకే మిటి ?" అని గయ్ మన్నారు.

"ఖర్మ నకండి - భయం అనండి" నవ్వింది దానికి కవ్వింపుగా.

"భయమా ? నాకా? ఎందుకూ వైర్ల పై నుంచి దూకటానికా! నా కాలేజి రోజుల్లో లాంగ్ జంప్‌లకూ, హైజంప్‌లకూ వచ్చిన కప్పులు నీ ఎదురుగానే ఉన్నాయి ఓ మారు చూడు వెర్రి మొగవాఁ !" అవమానాన్ని సహించలేక బిగ్గరగా అరిచారాయన.

"అయితే పదండి-ఇప్పుడవసరం మనది !" అందావిడ హుందాగా, ఇరుకున పడ్డారాయన.

ఆ రాత్రి ఇలా ఎవరైనా చూస్తే దొంగను కుంటారో ఏమో ! అసలే పాముల భయం— రకరకాల భయపడుతూనే నాగేశం ఇంట్లో బార్బుడువైరు దూకడానికి నిశ్చయించుకున్నారాయన.

"ఆ మాట విని ఆ జరీ పంచె విప్పి అక్కడ పెట్టి, డ్రాయరులో వెళ్ళండి చాలు. ముళ్ళు తగులుకుంటే బంగారులాంటి పంచ చిరిగేను." అంటూ అది తీసి పక్కన పెట్టేయమందావిడ.

సూటూ. బూటూ, సైంలేకుండా ఎన్నడూ గడప దాటని ప్రొసర్ గారు చివరికి మోకాళ్ల వరకు ఉన్న డ్రాయరు బనీనులో నెమ్మదిగా ఎలాగయితేనేం నాగేశం ఇంట్లో ప్రవేశించారు.

ఎక్కడా చడి లేదు. అడుగులో అడుగేసు కుంటూ వెళ్ళి గొలుసు విప్పబోయారాయన.

యజమానిని చూసిన ఆనందంలో ఆ గోమాత వోరారా అంబా అని ఓ సంతోష జనకమైన అరుపు అఱిచింది. గోవర్ధనం గారికి ముందే గొంతు పొడారి పోయి ఉంది.

"నీ అరుపు మండ" అనుకున్నారు మనసులోనే.

ఆయనిలా అనుకుంటూ ఉండగానే ఓ మెరుపు మెరిసింది. దాంతోపాటే పిడుగు పడటంపోయి "క్లిక్" మంది-ప్రాణం పోయినంత పనయిందాయనకి.


"అరె! మీరా గురువుగారు" అంటూ అ తవరకూ చీకట్లో నక్కి అం గమనిస్తూ సరియైన వేళకి ఓ ఫోటో తీ నాగేశం లైటు వేసాడు.

ఎదురుగా మినీస్కర్ట్ లాంటి వాయర్‌తో భుజాల మీద నుంచి జారిపోతు ఒనీనుతో సగం పోగా మిగిలిన ప్రా ణాలతో గోవర్ధనంగారు!

"జన్మ తరించింది" అనుకున్నా వాగేశం.

"గురువుగారూ! మీరా! కొం మునిగిపోను సుమండీ! కేక లేసి నలుగుర్ని పిలుద్దామను కుంటున్నాను. నయమే! ఇంతతో రిపోయింది" అన్నాడు అంగలారుస్తూ.

"అవునోయ్....నిద్రలో ్న డిన్నర్ చెయ్యటం ఇష్టం లేక....ఏమిటి ఈ వెధవ పుతో....పాపం....నీ తోట....ముండ!"



అన్నారాయన వచ్చీ రాని విలో నత్తి నత్తిగా.

"నా తోట బంగారమా ు.... ఎంత పొరపాటు జరిగిపోయిందిసార్! ది మీ ఆవని తెలిస్తే అసలు కట్టేవాడినా? ఏ టో వెధవది. నా కళ్ళకి అన్ని ఆవులూ ఒక్కలా గేంటాయి, పోల్చుకోడం రాదు నాకు - అ న్నిలా వదిలే స్తూన్న వాళ్ళ మీద వట్టి పయింట్స్ ఎవరూ పట్టించుకోవడం లేదని టోతో సహా పట్టి ఇద్దామనుకున్నాను. అంతే ....ఛ....చ ఎంత పని జరిగింది." అంటూ ఆవు నోది లేసాడు వాగేశం.

పక్క చచ్చి నిల్చున్న ్రొఫెసర్ గారు దివాలా తీసినట్లు అయిపోం ఇంటికెళ్ళి పోయారు.

వాగేశం నిశ్చింతగా నిద్రపో ాడా రాత్రి.

అప్పటికది ఎన్నోసారో కాని మళ్ళీ రీడర్ పోస్ట్‌కి ఇంటర్వ్యూలు మొదల ుతున్నాయి. ప్రతిసారీ వాగేశం అప్లయి చెయ్యటం, సెలక్ట్ కాకపోవటం పరిపాటే.

ఆ రోజు ఉదయానే గోవర్ధన గారి రూము కొచ్చాడు వాగేశం.

"గురువు గారు!" అన్నా వినయంగా "గురువు దైవంతో సమాన మ ారు" అని అన్నాడు.

"నీ భక్తి మండ!" లోలోప తిట్టుకున్నా రాయన.

"ఏం కావాలోయ్?" అని ామూలుగా

## కవితోపనిషత్

రంగస్థలం మీద నిపుణంగా గజ్జె కట్టిన
పాదాల స్వేచ్ఛా నర్తనం కవిత్వం
తెల్ల కాగితం మీద చెయ్యి తిరగిన
కుంచె యథేచ్ఛా సంచారం కవిత్వం
వేణు గానానికి మైమరచిన లే వెన్నెల
కరగి కరగి నీరై ఏరై ప్రవహించడం కవిత్వం
ఉలి తాకిడికి శిల శిల్పమై నిలవడం కవిత్వం
కృత్యాద్యవస్థను నవమాసాలు మోసి
పండంటి కావ్య శిశువును ఎత్తుకోవడం కవిత్వం
తోకతో సముద్ర జలాన్ని మళ్ళించ ...త్నించే
ఉడత వీపును వేళ్ళతో నిమరడం కవిత్వం
హృదయంలో ఉదయం ఉప్పొంగడం కవిత్వం
మనసు ఊయలలో పవ్వళించిన భావ ...కు
రెక్కలు మొలిచి కదలడం కవిత్వం
కడుపు నిండిన రోజున ముష్టి ముసలి...
ఎండలో వాన కురిసినట్టు నవ్వడం కవిత్వం
గుండెలోకి కొత్త రక్తం ప్రవహించడం కవిత్వం
గుండె స్పందించడం కళ్ళు చెమరించడం కవిత్వం
గుండె గనిలోంచి బంగారం తియ్యడం కవిత్వం
దుండెని జాయిలర్లా మండించడం కవిత్వం
సూర్యకాంతిని చూసి భాషా వర్ణంలో అందంగా
ఎగిసిపడే రంగు చేపలు పదాలు
బట్టతల మీద అరుదుగా అపురూపంగా నిలిచి
పిల్లగాలికి తలలూపే కురులు పదాలు
మంచుమీద స్కేటింగ్ చేసినా నిప్పు... ఏరు ఈదినా
పసివాడికి పళ్ళు వస్తున్నట్టుగా
పిల్లవాడి పై పెదవిపై నూనూగు మీ...ంకట్టు పొటమరిస్తున్నట్లుగా
సహజ సుందరంగా నిసర్గ రమణీయంగా
భావాలు అహమహమికతో పుట్టుక...రావాలి
ఎవరూ ఊహించని లోకాలకు తలుపులు తెరవాలి
భాషారణ్యంలో భావం దారితప్పి పో...డదు
భాష కాళ్ళముందు భావాన్ని సాష్టాంగ ప్రణామం చేయించి
కలం గొడ్డలితో దాని తల కొట్టెయ్య...డదు
శబ్ద సంగీతాన్ని గుండె చెవిలో ఆకర్ణించాలి
ఇంద్రుడికి ఒళ్ళంతా కళ్ళున్నట్టు
కవీంద్రుడికి ఒళ్ళంతా చూపులు మొల...లి
మేధస్సులోంచి పుట్టుకొస్తున్న
ప్రశ్నార్థకాల సైన్యాలతో పోరాడి ...లబడి
సహేతుక శాస్త్రీయ భావాలు
కాగితం మీద పురుడు పోసుకోవాలి
ఊహాలు సముచితమైన ఉడుపులు కట్టు...ని
రసన రంగస్థలంపైన నడయాడడం ...త్వం
సన్న తుంపర కురుస్తున్న ఉదయాన
హృదయ గగనాన హరివిల్లు విరిసి వర్ణ... స్వరాలై
నవంసాలను పలికించడం కవిత్వం
చెలరేగుతున్న అసత్యాన్ని నిలువునా ...హించడం కవిత్వం
కొడిగడుతున్న సత్యానికి ప్రాణం పో...య్యడం కవిత్వం
అంతర్మథనాన్ని బహిర్గత పరిచే ప్రా...లిపి కవిత్వం
హృదయ హిమాలయం నుండి ఎగసిదు...కే
అనంత రసగంగ కవిత్వం!

**ఏ. సూర్య ప్రకాష్**

అడిగారు.

"ఏంలేదు సర్! గురు పౌర్ణమి వస్తూంది. నాకు మీ ఫోటో ఒక్కటి ఇప్పిస్తే...."

"ఆ .... ఆ .... ఏవిటీ!" మళ్ళీ నత్తి మొదలైందాయనకి.

"ఫిల్మ్ డెవలప్ చేయిస్తే ఫోటో వస్తుందనుకోండి.... కాని మరీ బొత్తిగా డ్రాయరు, బనీనుతో.... ఏమిటో....నాకే...." నసగడం మొదలెట్టేడు నాగేశం.

ప్రొ॥ గోవర్ధనం గారికి పై గొంతు బిగిసినట్లయి పోయింది. ఓ క్షణం ఊపిరాడలేదు.

"నాగేశం! శుద్ధ వైదీకంగా అడుగుతున్నా వోమాట చెప్పు, ఎప్పుడూ నేనిక్కడే ఉఘోరిస్తూంటే ఫోటో ఎందుకు?" ఉడుకుమోత్తనం దాచుకుంటూనే సాత్వికంగా అడిగేడు.

"నేనుండ బోవటం లేదు కదా సర్? ఈ ఇంటర్వ్యూ లయ్యేక నే నెటూ నెత్తిన గుడ్డ వేసుకుని ఎల్లై నా పోవల్సిందే...."

"అంటే?"

"అం ఏముందీ? నా కెటూ ప్రొమోషన్ రాదు. సిగ్గులేకుండా ఎన్నాళ్ళని పడి ఉండను? అందు కని...." అమాయకంగా చూసేడు నాగేశం. ఆ అమాయకత్వం అతని ప్రత్యేకత.

అప్పుడే నాగేశం తన బనీను ఫోటోను లైఫ్ సైజుకి డెవలప్ చేసి, ఎన్‌లార్జ్ చేయించి నాలుగురోడ్ల జంక్షన్లో ఊరేగిస్తున్నట్టు విలవిల్లాడిపోయారాయన. 'నాగేశం — యూ రెచెడ్! ట్రబుల్ సమ్ ఫెలో!' పళ్ళు కొరుక్కున్నారు.

"ప్రొమోషనెందుకు రాదోయ్? వెధవ ప్రమోషన్ దేముంది? అంతేగా!" ఎర్రగా కందగడ్డలా ముఖం చేసుకున్నారు.

"నాకా! నాకు ప్రొమోషనా! ఏంటి సర్ మీరనేది?" హడావిడిగా తడబడ్డాడు నాగేశం.

"కాని, చిన్నమాట....నాకోసం కాదనుకో! అదే మీ గురువమ్మగారు బాధపడుతుందని....ఏంకాదు... మరే—ఆ ఫిల్మ్ మాత్రం డెవలప్ చేయించకుండా నాకిచ్చేసావంటే..."

"అదో పెద్ద లంచమా సర్? వెధవ ప్రమోషన్ దేముంది? మీరు నా గురువులు...." వినమ్రంగా దండం పెట్టాడు.

○ ○ ○

నాగేశం సెలక్టయ్యాడు ఇంటర్వ్యూలో. అతని చేతికి ఆర్డరొచ్చింది.

ప్రొఫెసర్ గారి చేతికి ఫిల్మొచ్చింది.

అలవాటు లేని నాగేశం రోజూ ఉదయాన లేస్తూనే గోమాతకి నమస్కరించటం అలవాటు చేసుకున్నాడు.

ఆ అలవాటున్న ప్రొ॥ గోవర్ధనంగారు 'దిక్కుమాలిన గొడ్డు'ని అమ్మి పారేసారు. ✱